క్లుప్తంగా

విశాఖ వెళ్లి పింఛన్ అందజేత



యేగ్నశ్వర భుక్తకు పింఛన్ అందజేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్ దివ్య

నరసన్నపేట: నరసన్నపేట మండలం లుకలాం గ్రామానికి చెందిన కన్నేపల్లి యేగ్నశ్వర భుక్త అనారోగ్యంతో విశాఖపట్నంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. లుకలాం సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ దివ్య మంగళవారం ఆస్పత్రికి వెళ్లి వృద్ధాప్య పింఛన్ అందజేశారు. యేగ్నశ్వర భుక్త సంతోషం వ్యక్తం చేశారు. నరసన్నపేటలో 98 శాతం మేర పింఛన్ల పంపిణీ పూర్తయినట్లు ఎంపీడీఓ మధుసూదనరావు తెలిపారు.

వాటర్ ప్లాంట్ వితరణ



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న రంగనాథ్

నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నరసన్నపేట పట్టణానికి చెందిన ఊణ్ణ రంగనాథ్ వాటర్ ప్లాంట్‌ను వితరణ చేశారు. రూ.1.20 లక్షల విలువ కలిగిన ఈ వాటర్ ప్లాంట్ తన చిన్నాన్న శివప్రసాద్ జ్ఞాపకార్థం వితరణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు వాటర్ ప్లాంట్‌ను తన సోదరులతో కలిసి మంగళవారం ప్రారంభించారు. రంగనాథ్‌ను ప్రిన్సిపాల్ పి.లత అభినందించారు. అధ్యాపకులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డిగ్రీ కళాశాల దినోత్సవం..

ప్రభుత్వ డిగ్రీ కళాశాల దినోత్సవం మంగళవారం సందడిగా నిర్వహించారు. విద్యార్థులు బాగా చదువుకుని కళాశాలకు మంచిపేరు తీసుకురావాలని ప్రిన్సిపాల్ పి.లత ఆకాంక్షించారు. 2022–23 విద్యా సంవత్సరంలో అన్ని గ్రూపుల్లో 79 శాతం మేరకు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.

సైకిల్ షెడ్ ప్రారంభం



సైకిల్ షెడ్‌ను ప్రారంభిస్తున్న సీఐ వేణుగోపాలరావు, వెంకటరమణయ్య

కొత్తూరు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మండలంలోని మదనాపురం గ్రామానికి చెందిన ప్రముఖ సాయి భక్తుడు, సామాజిక కార్యకర్త కొంచాడ వెంకటరమణయ్య తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రూ.2 లక్షలతో సైకిల్ షెడ్ నిర్మించారు. దీనిని కొత్తూరు సీఐ వేణుగోపాలరావు మంగళవారం ప్రారంభిచారు. వెంకటరమణయ్య దాతృత్వాన్ని పలువురు వక్తలు కొనియాడారు. వెంకటరమణయ్యను సీఐ, ప్రిన్సిపాల్, అధ్యాపకులు సత్కరించారు. సామాజిక వేత్త ఎద్దు గోపాలదాసు మాస్టార్, ఎస్ఐ ఎం.గోవింద తదితరులు పాల్గొన్నారు.

బదిలీ అధ్యాపకులకు సత్కారం..

కాలేజీ నుంచి ఇటీవల బదిలీపై వెళ్లిన పులువురు అధ్యాపకులను ప్రిన్సిపాల్ రవికుమార్, గోపాలదాసు నాయుడులు సత్కరించారు. అనంతరం గురుపూజోత్సవం నిర్వహించారు.

పరామర్శ..



శ్రీదేవిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కృష్ణదాస్

జలుమూరు: కరవంజ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకురాలు సంపతిరావు శ్రీదేవి అనారోగ్యంతో బాధపడుతున్నారు. నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ మంగళవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ మెరుగైన వైద్య చికిత్స తీసుకోవాలని సూచించారు. ఎంపీపీ వాన గోపి, వైస్ ఎంపీపీ తంగి మురళీ కృష్ణ, సర్పంచ్ జుత్తు నేతాజి, దామ మన్మథరావు, గొల్లంగి జగన్నాథరావు తదితరులు ఉన్నారు.

నాగుపాము కలకలం



గుత్తావల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నాగుపాము

బూర్జ: మండలంలోని గుత్తావల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నాగుపాము కలకలం రేపింది. పీహెచ్‌సీలో విధులు నిర్వహించేందుకు మంగళవారం ఉదయం సిబ్బంది తలుపులు తెరిచారు. ఓ గదిలో చిన్నగా శబ్దం రావడంతో వెళ్లి చూశారు. గదిలో నాగుపాము బుసలు కొడుతూ తిరుగుతుండటాన్ని గుర్తించారు. సిబ్బంది పీహెచ్‌సీ నుంచి బయటకు పరుగులు తీశారు. స్థానికులు అక్కడకి చేరుకుని నాగుపామును బయటకు పంపించేశారు.



హిరమండలం: ఎమ్మార్సీలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే రెడ్డిశాంతి



జలుమూరు: కరవంజ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గణేష్ పట్నాయక్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



పాతపట్నం: మండల కేంద్రంలోని సర్వేపల్లి విగ్రహానికి పూలమాల వేస్తున్న పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి

గురువులే సమాజ నిర్దేశకులు

• ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం • సర్వేపల్లి విగ్రహాలు, చిత్రపటాలకు ఘన నివాళులు



పొందూరు: కృష్ణాపురంలో స్పీకర్ తమ్మినేని సీతారాంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

ప్రథమ ఉప రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకుని, ఉపాధ్యాయ దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సర్వేపల్లి విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సత్కరించారు. అజ్ఞానమనే అంధకారాన్ని పారద్రోలి, విజ్ఞానమనే వెలుగును ప్రసాదించే వారే గురువులని, అటువంటి మహోన్నతులను సన్మానించుకోవడం మన బాధ్యత, అదృష్టంగా భావించాలని వక్తలు తెలిపారు.

– సాక్షి నెట్‌వర్క్



నరసన్నపేట: ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధ్యాయులను సత్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



కొత్తూరు: కడుము జెడ్పీహెచ్‌ఎస్‌లో సర్వేపల్లి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



ఆమదాలవలస: ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో అధ్యాపకులను సన్మానిస్తున్న దృశ్యం



బూర్జ: దొంకలపర్త ఎంపీపీ పాఠశాలలో సర్వేపల్లి జయంతి వేడుకల్లో విద్యార్థులు



సారవకోట: ఎంపీడీఓ కార్యాలయంలో గురువులను సన్మానిస్తున్న ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు



మెళియాపుట్టి: చాపరలో ఉపాధ్యాయులను సత్కరిస్తున్న రామరాజు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు రామరాజు



ఆమదాలవలస రూరల్: ఎమ్మార్సీలో రాధాకృష్ణన్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ వాసుదేవరావు, ఉపాధ్యాయులు



పోలాకి: ఏపీ మోడల్ స్కూల్‌లో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గురువులకు సత్కారం



సరుబుజ్జిలి: రొట్టవలస జెడ్పీహెచ్‌ఎస్‌లో ఉపాధ్యాయులను సత్కరిస్తున్న రేపటి ఫౌండేషన్ ప్రతినిధులు



నరసన్నపేట: నడగాంలో సర్వేపల్లి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



ఎల్.ఎన్.పేట: కరకవలస జెడ్పీహెస్‌లో సర్వేపల్లి విగ్రహానికి పూలమాలను వేస్తున్న ఉపాధ్యాయులు



బూర్జ: పెద్దపేట ఎంపీపీ పాఠశాలలో సర్వేపల్లి వేషధారణలో విద్యార్థి

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం



బూర్జ: సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



సారవకోట: కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

• స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్
• గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన

బూర్జ: సంక్షేమం, అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని అప్పలపట్నాయకునిపేట (ఏపీ పేట) గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు వివరించారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా, లేదా అని అడిగి తెలుసుకుని కరపత్రాలు అందజేశారు. ఎవరికైనా అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందకపోతే సాంకేతిక కారణాలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రానున్న ఎన్నికల్లోనూ వైఎస్సార్‌సీపీకి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురపు రామారావు, పలు శాఖల అధికారులు, సిబ్బంది, మండల ప్రత్యేక ఆహ్వానితుడు కర్నేన నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు, ఏపీ టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, డీసీఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాం నాయుడు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఇసాయి వెంకటరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ గుమ్మడి రాంబాబు, పార్టీ సీనియర్ నాయకుడు బొడ్డేపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

సారవకోట: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండలంలోని మహాశింగి, పనసలోవ, మొదలికొత్తూరు, రేగులపాడు, కొత్తపేట గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. గ్రామాల్లో సమస్యలుంటే స్థానిక నాయకుల ద్వారా తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తామన్నారు. మాజీ జెడ్పీటీసీ ధర్మాన పద్మప్రియ, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, సారవకోట పీఏసీఎస్ చైర్మన్ గెల్లంకి వెంకటరావు, సర్పంచ్ జన్ని అనిరుద్రుడు, కొండాల బాబూరావు, సాగిపల్లి దండాశి, బాడాన కృష్ణారావు, మాజీ సర్పంచ్ కాళ్ల సింహాచలం, వైస్ ఎంపీపీ గుణుపురం రామారావు, ఎడ్ల అసిరయ్య, పార్టీ నాయకులు రంజిత్, గోవిందరావు, నక్క తులసీదాస్, యాళ్ల శ్యామసుందరరావు, నక్క రామరాజు, బూర్లె మోహన్‌రావు పాల్గొన్నారు.

అవినీతికి కేరాఫ్ చంద్రబాబు

• వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జి చింతాడ రవికుమార్



మాట్లాడుతున్న చింతాడ రవికుమార్

ఆమదాలవలస: అవినీతి ఆరోపణలకు సంబంధించి మాజీ సీఎం చంద్రబాబు ఇన్‌కమ్ టాక్స్ అధికారులకు లేఖలు రాయడం కాదని, రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జి చింతాడ రవికుమార్ డిమాండ్ చేశారు. ఆమదాలవలస పట్టణంలో గల జగనన్న ప్రజాసేవా కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. 2014–19 మధ్య అమరావతి రాజధాని పేరుతో ప్రజలనే కాకుండా భూములు ఇచ్చిన అమరావతి రైతులను మోసం చేసిన ఘనుడు చంద్రబాబు అని అన్నారు. గత కొనేళ్లుగా ఇన్‌కమ్ టాక్స్ అధికారులు చంద్రబాబుకు నోటీసులు ఇస్తున్నా.. మేనేజ్ చేస్తూ వచ్చారని, ఈసారి అడ్డంగా దొరికిపోయారన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పినట్టుగానే అమరావతి అనేది పెద్ద స్కామ్ అని, అందులో మొదటి నిందితుడు చంద్రబాబే అని అన్నారు. రూ.250 కోట్లు అవినీతి జరిగిందని క్లియర్‌గా తెలుస్తున్నా.. చంద్రబాబు ఇంకా నీతిమంతుడు అని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రజలు ఇప్పటికైనా చంద్రబాబు నిజస్వరూపం తెలుసుకోవాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు ముద్దాడ ఈశ్వరరావు, కొప్పల ఈశ్వరరావు, పైడి రామారావు, గురుగుబెల్లి భాస్కరరావు, చింతాడ రాఘవేంద్ర పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ప్రజలే శక్తిమంతులు

• స్పీకర్ తమ్మినేని సీతారాం

పొందూరు: ప్రజాస్వామ్యంలో అత్యంత శక్తిమంతులు ప్రజలేనని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని కృష్ణాపురం గ్రామంలో నూతన సచివాలయం భవనాన్ని, రైతు భరోసా కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. 14 ఏళ్లలో టీడీపీ చేసిన పనులు, నాలుగేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధికి సంబందించి ఒకే వేదికపై మాట్లాడే దమ్ము టీడీపీ నాయకులకు ఉందా అని ప్రశ్నించారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజలకు మంచి చేస్తే మరలా ఓటు రూపంలో కృతజ్ఞతను తెలపాలని కోరారు. ఆమదాలవలస నియోజకవర్గ ప్రజలు నాకు అప్పగించిన బాధ్యతను నెరవేర్చేందుకు అహర్నిశలు పని చేస్తున్నానన్నారు. ప్రభుత్వ పాలన పేదల చెంతకే చేరాలని గ్రామాల్లోనే సచివాలయం, ఆరోగ్య కేంద్రాలు, ఆర్‌బీకేలను సీఎం జగన్ ఏర్పాటు చేశారన్నారు. ప్రతి ఇంటికీ తాగునీరు, ప్రతీ సెంటుకు సాగునీరు అందిస్తున్నామన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయం స్థల దాత గార వెంకటరమణ పలు సమస్యలను స్పీకర్ కృష్టికి తీసుకువచ్చారు. అన్ని సమస్యలను పరిష్కరిస్తానని స్పీకర్ హామీ ఇచ్చారు. జెడ్పీటీసీ లోలుగు కాంతారావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పప్పల రమేష్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, కిల్లి నాగేశ్వరరావు, వండాన వెంకటరావు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

ఎల్.ఎన్.పేట: ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని లక్ష్మీనర్సుపేట ప్రభుత్వ ఆస్పత్రి వైద్యురాలు ఎస్.సునీత అన్నారు. మండలం లక్ష్మీనర్సుపేట ప్రభుత్వ ఆస్పత్రిలో మంగళవారం ఆశ కార్యకర్తలతో జరిగిన సమీక్ష సమావేశంలో పలు సూచనలు చేశారు. వర్షాకాలం కావటంతో అనేక వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. గర్భిణులను ప్రతీ నెల ఆస్పత్రికి తనిఖీల కోసం వారిని తీసుకువచ్చే బాధ్యత ఆశ కార్యకర్తలపైనే ఉందన్నారు. ఆస్పత్రిలో ప్రసావాల సంఖ్యను పెంచాలన్నారు. పాము కాటు మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. తురకపేట ప్రభుత్వ ఆస్పత్రి డాక్టర్ లక్ష్మీదీప్, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

ఔదార్యం..



లక్ష్మీనారాయణకు నగదు, సరుకులు అందజేస్తున్న ట్రస్టు సభ్యులు

కొత్తూరు: మండలంలోని కుంటిభద్ర గ్రామానికి చెందిన భగత్‌సింగ్ ట్రస్టు సభ్యులు ఔదార్యం చాటారు. మండలంలోని కురిగాం గ్రామానికి చెందిన పోతల లక్ష్మీనారాయణ అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ట్రస్టు సభ్యులు రూ.12 వేల నగదు, రెండు నెలలకు సరిపడిన నిత్యావసర సరుకులు ట్రస్టు చైర్మన్ నడిమింటి జగదీష్ ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేశారు. అలాగే రాయల గ్రామానికి చెందిన గంట వసంతరావు పక్షవాతంతో బాధపడుతున్నారు. ఈయనకు ఇద్దరు చిన్నపిల్లలు ఉండటంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. రూ.20 వేల నగదు, నిత్యాసవర సరుకులు అందజేశారు.

74 మందికి వైద్య పరీక్షలు

బూర్జ: మండలంలోని కొల్లివలసలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మన్యం జిల్లా పాలకొండ శ్రీవిజయ మల్టీస్పెషాలిటీ హాస్పటిల్ వైద్యులు ఫర్హానా బేగం, అభినయ 74 మంది తనిఖీలు నిర్వహించారు. బీపీ, సుగర్ పరీక్షల చేపట్టి ఉచితంగా మందులు అందజేశారు. ఈ శిబిరాన్ని ఎంపీపీ కర్నేన దీప ప్రారంభించారు. మారుమూల గ్రామాల్లో వైద్యశిబిరాలు నిర్వహించి ప్రజలకు సేవలు అందజేయడం ఆనందదాయకమన్నారు.

సందడిగా ఫ్రెషర్స్ డే



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

నరసన్నపేట: స్థానిక కల్యాణ మండపంలో సంపత్ సాయి జూనియర్ కళాశాల విద్యార్థులు ఫ్రెషర్స్ డేను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్య ప్రతినిధి గణపతిరావు మాట్లాడుతూ ఇంటర్ దశ కీలకమన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న పలు పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉత్తమ విద్యార్థులకు ప్రత్యేక జ్ఞాపికలు బహూకరించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. సినిమా పాటలు, జానపదాలకు నృత్యాలు చేసి సందడి చేశారు.

అందరి అంగీకారంతోనే ఓట్లు తొలగిస్తాం

• ఆర్‌ఓ జయదేవి



మాట్లాడుతున్న ఆర్‌ఓ జయదేవి

నరసన్నపేట: ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణలో భాగంగా నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి 1,872 ఓట్లను జాబితా నుంచి తొలగించనున్నామని నరసన్నపేట ఎన్నికల అధికారి జయదేవి తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఇంటింటి సర్వేలో భాగంగా బీఎల్‌ఓలు 1,872 ఓట్లను జాబితాల నుంచి తొలగించాలని నిర్ధారించారని, ఈ మేరకు బీఎల్‌ఏలు కూడా తమ అంగీకారం తెలిపారన్నారు. కొత్తగా ఓటు కోసం 3,551 దరఖాస్తులు, తప్పుల సవరణకు, ఒక పోలింగ్ కేంద్రం నుంచి మరో కేంద్రానికి మార్పులు, ఇతర సవరణల కోసం 7,346 దరఖాస్తులు వచ్చాయని, వీటిని పరిశీలిస్తున్నామన్నారు. అర్హత, నిబంధనల మేరకు ఓటు హక్కు కల్పించడం, సవరణలు చేయడం జరుగుతుందన్నారు. అలాగే పోలింగ్ కేంద్రాలు కొత్తగా ఏర్పాటు చేయాలన్నా, ఉన్న పోలింగ్ కేంద్రాలను మార్చాలన్నా తెలిజేయాలన్నారు. ఓట్ల తొలగింపుల జాబితా కావాలని రాజకీయ పార్టీల నాయకులు ఆర్‌ఓకు కోరారు. ఈ సమావేశంలో నాలుగు మండలాల తహసీల్దార్‌లు, వైఎస్సార్‌సీపీ, టీడీపీ, బీఎస్పీ, బీజేపీకి చెందిన నాయకులు బగ్గు రమణమూర్తి, చింతు రామారావు, కణితి కృష్ణారావు, కనుసు సీతారాం, బొబ్బాది ఈశ్వరరావు, కె.నీలకంఠం, ఎన్నికల డీటీ శరత్ తదితరులు పాల్గొన్నారు.

నాడు-నేడుతో పోలాకి పీహెచ్‌సీ అభివృద్ధి

పోలాకి: మండల కేంద్రంలో దశాబ్దాల కాలం నుంచి అందుబాటులో ఉండి సేవలందిస్తున్న పీహెచ్‌సీని నాడు-నేడు ద్వారా అభివృద్ధి చేశామని మండల పరిషత్ సలహాదారు ముద్దాడ బైరాగినాయుడు అన్నారు. వైద్యాధికారి శ్రీనాథ్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ఆస్పత్రి అభివృద్ధి మండలి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండలంలోని గుప్పెడుపేట, పోలాకి పీహెచ్‌సీలను సుమారు కోటి రూపాయలతో అభివృద్ధి చేశామన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పేదల వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ పెడితే వాటిని శతశాతం అమలు చేసేందుకు నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ కృషి చేస్తున్నారన్నారు. ఎంపీడీఓ ఉషశ్రీ, ఆర్‌ఐ కోటి, సర్పంచ్ మజ్జి రమణమ్మ, ఎంపీటీసీ సభ్యుడు తూలుగు అశోక్‌కుమార్, వైఎస్సార్‌సీపీ నాయకుడు త్రినాథరావు పాల్గొన్నారు.

మానస సరోవర్‌తో చెరువుల అభివృద్ధి

సారవకోట: మానస సరోవర్ పథకంతో జిల్లాలో 88 చెరువులను అభివృద్ధి చేస్తున్నట్లు డ్వామా పీడీ చిట్టిరాజు అన్నారు. మండల కేంద్రంలోని శివరామపాత్రుని కోనేరును మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కోనేరు అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు తెలిపారు. కోనేరుకు మెట్లు, మదుము నిర్మించాలని, స్టోన్ ప్యాకింగ్ చేపట్టాలని స్థానికులు పీడీని కోరారు. ప్రతిపాదనలు చేయాలని సిబ్బందికి పీడీ సూచించారు.